విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఇంటూరి బ్రదర్స్ అరెస్టు

విశాలాంధ్ర- నెల్లూరు: టీడీపీ నాయకులు ఇంటూ రి బ్రదర్స్‌ను కందు కూరు పోలీసులు హైదరాబాద్‌లోఅరె స్టు చేశారు. ఈనెల 28తేదిన కందు కూరు లో చంద్రబాబు నాయుడు సభలో 8 మంది దుర్మరణం చెందిన సంగతి తెలిసిందే. దీంతో టీడీపీ కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జీ ఇంటూరి నాగేశ్వరరావు , నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్‌ల పై 174 , 304ఏ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌లోని ఇంటూరి నాగేశ్వరరావు, రాజేష్‌ల ఆఫీస్‌లకు పోలీసులు వెళ్లి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారికి కందుకూరు తీసుకుని వస్తున్నట్లు టీడీపీ వర్గాల తెలిపారు.

దేశానికే ఆదర్శం సచివాలయ వాలంటరీ వ్యవస్థ :మంత్రి కాకాణి

విశాలాంధ్ర- మనుబోలు: దేశానికి ఆదర్శంగా సచివాలయ వ్యవస్థ నిలుస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో ఈ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు అందచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం సర్వేపల్లి నియోజక వర్గం, మనుబోలు మండల కేంద్రంలోని డిపిఆర్ కల్యాణ మండపంలో మండలం లో కొత్తగా పింఛన్లు మంజూరైన 231 మంది పింఛను లబ్ధిదారులకు మంత్రి పింఛన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు అందచేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్ మంజూరు చేస్తున్నా మన్నారు. అందులో భాగంగా మండలంలో కొత్తగా 231 మందికి పింఛన్లు మంజూరు చేసి సంబంధిత లబ్ధిదా రులకు ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ ,వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి ,ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, నెట్ క్యాబ్ చైర్మన్ దాసరి భాస్కర్ గౌడ్, ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి, ఏడ మల్లికార్జున్ రెడ్డి, గుమ్మడి వెంకటసుబ్బయ్య యాదవ్, కొలనుకుదురు సర్పంచ్ వెంకట రమణయ్య, బద్దవోలు సర్పంచ్ శశి కుమార్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, సర్పంచ్ బందెల వేణు గోపాల్, ప్రదీప్ రెడ్డి, నరేంద్ర, అడపాల శివ కుమా ర్ రెడ్డి, దువ్వూరు సుధా కర్ రెడ్డి, చెముడు గుంట ఏడుకొండలు ,ఆవు ల తులసీరామ్, చాన్ బాషా, గోను దశయ్య, సర్వే పల్లి నియోజకవర్గం కో కన్వీనర్ గుంజి రమేష్, మండల వ్యాప్తంగా అన్ని శాఖ అధికారులు, నాయ కులు పాల్గొన్నారు.

నిరసనకు బయలుదేరిన మాలేపాటిని అడ్డుకున్న పోలీసులు

- జీవో నెంబర్ 1ప్రకారం అనుమతులు లేవన్న పోలీసులు
- భారీ స్థాయిలో మాలేపాటి నివాసానికి చేరుకున్న టీడీపీ నాయకులు
- అధికార పార్టీకి ఒక న్యాయం, ఇతరులకు మరో న్యాయమా?
- నిరంకుశ వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్న మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై గలమెత్తుతున్న ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కడానికై ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం బ్రిటిష్ కాలం నాటి చట్టంలోని జీవో నెంబర్ 1ను అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ కావలి పట్టణ ట్రంకు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో గురువారం జరగవలసిన నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. సుబ్బానాయుడు ని ఆయన ఇంటి వద్దనే పోలీసులు అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా వెళ్లరాదంటూ నోటీసు అందజేశారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఇంటి వద్దకు చేరుకున్నారు. ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కడానికై అధికార పార్టీ వారు చేస్తున్న ఈ ప్రయత్నాలపై మాలేపాటి సుబ్బానాయుడు మండిపడ్డారు. భారీ స్థాయిలో పోలీసులు రావడంతో ఏమి జరుగుతుందో తెలియక స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. పెద్ద సంఖ్యలో వచ్చిన పోలీసులు మాలేపాటి ని బయటకు రానివ్వకుండా అడ్డుగా ఉండిపోయారు. పోలీసుల తీరును నిరసిస్తూ నేతలు, కార్యకర్త లు నిరసన తెలియజేస్తూ కింద కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో ముఖ్యమంత్రి పరిపాలన చేస్తూ విచిత్రమైన జీవోలను విడుదల చేస్తూ ప్రజలను, ప్రతిపక్ష పార్టీలను, ప్రజా సంఘాలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. ఈ రాష్ట్రంలో దళితుల పై దాడులు ఎక్కువై పోయాయని, ముఖ్యంగా కావలి నియోజకవర్గంలో దళితులపై దాడులు ఎక్కువై పోయాయ న్నారు. ఒక దళిత యువకుడిపై దాడి చేసిన వైసీపీ నేత పై స్టేషన్ బెయిల్ ఇచ్చే కేసు నమోదు చేశారన్నారు. అధికార పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్ష పార్టీలకు ఒక న్యాయం జరుగుతుందని ఆరోపించారు. అధికారపార్టీ ని ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయని ప్రజలు సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి జ్యోతి బాబురావు, మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ అలేఖ్య, అన్నపూర్ణ శ్రీను, యేగూరి చంద్రశేఖర్, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బడుగులకు బంగారు భవిష్యత్తే ధ్యేయం

విశాలాంధ్ర-కలిగిరి: మండల కేంద్రమైన కలిగిరిలో ఆర్అండ్‌బి బంగ్లాలో ఉదయగిరి నియోజకవర్గం ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమూరు శాంసన్ మాదిగ అధ్యక్ష తన జరిగింది.ముఖ్య అతిథిగా ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జ్ గొల్లపల్లి శ్రీనివాస మాదిగ పాల్గొన్నారు. ఈ సమావేశం లో ఆయన మాట్లా డుతూ జనవరి 11వ తేదీన బెంగుళూరులో జరుగు ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రతి రాజకీయ పార్టీలు అన్యాయం చేస్తున్నాయని ఆయన తెలిపారు. మందక్రిష్ణ మాదిగ ఎంఎస్‌పి స్థాపించి మాదిగలతో పాటు, వెనుకబాటలో ఉన్న అన్ని వర్గాలకు రాజ్యాంగ ఫలాలను అంధించి బడుగులకు బంగా రు భవిష్యత్తు నిర్మించడమే ధ్యేయంగా ఎంఎస్‌పి పని చేస్తూం దని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు గోసిపాతల వెంకటేశ్వర్లు మాదిగ,పందిటి అంబేద్కర్ మాదిగ, నాయకులు గోసాల కొండల రావు, స్వర్ణ కొండయ్య, బొర్రా ఏడుకొండలు,అనఉద్, సుజాత, వెంగళరావు,చెంచయ్య,సాయి,తిరుమలేష్,రాజయ్య,చినమాలకొండయ య్య పాల్గొన్నారు.

జివో నెం1 పత్రులు దహనం

నిరసన వ్యక్తం చేసిన వామపక్షాల నాయకులు

విశాలాంధ్ర-నెల్లూరు: రా ష్ట్ర ప్రభుత్వం అర్ధరాత్రి విడుదల చేసిన జివో నెం1ని వెంటనే ఉపసంహ రించు కోవాలని వామపక్ష పార్టీలు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ , సీపీయం ఆధ్వర్యంలో కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణ లో జివో నెం1 పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ కందు కూరు నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్‌బాబు మాట్లాడుతూ బ్రిటిష్‌కాలం అమలు చేసిన నిబంధనలు జగన్‌మోహన్ రెడ్డి తిరిగి అమలు చేయాలని చూడటం ఆయన నిరంకుశ పాలనకు అర్ధం పడు తుంద`న్నారు. ప్రజాస్వామానికి జివో నెం1 గోడలిపెట్టు వంటి దన్నారు. నిరంకుశ పాలన సాగించిన ఎందరో కాలగర్భం లో కలిసిపోయారన్నారు. సీపీఐ ఏరియా కార్యదర్శి ఎస్ఏ గౌస్ మాట్లాడుతూ ప్రజాస్వామానికి విర్ధుదంగా, ప్రజల హక్కులను కాలరాసే విధంగా జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని దు య్య బట్టా రు. వెంట నే ఆ జివోను ఉప సంహ రిం చు కోవాలని డి మాండ్ చేశారు. అనంతరం కందు కూరు సబ్ కలెక్టర్ శోభికకు జివో నెం1 వెంటనే రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పి.మాలకొండయ్య , హుస్సేన్ , బోల్లోజుల బాలబ్రహ్మాచారి , కె. సత్యనారాయణ సీపీయం నాయకు లు డి.రామ్మూర్తి , మాలకొండయ్య, ఎం.ప్రసాదు , రాయు డు, విసికే పార్టీ నాయకులు కసుకూర్తి మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలకు సంకెళ్లు జీవో నెం1

విశాలాంధ్ర-నెల్లూరు: ప్రజా ఉద్య మాలను అణచివేయడానికి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జీవో నెంబర్1ని తక్షణమే రద్దు చేయాలని వి.సి.కె.పార్టీ నాయకులు కసుకుర్తి మాల్యాద్రి కందుకూరులో డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించలేనిముఖ్యమంత్రి భవిష్యత్తు లో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని ముందుగా గ్రహించి బ్రిటిష్ కాలంలో ప్రవేశపెట్టిన చట్టాన్ని నేడు రాష్ట్రంలో అమలు చేయాలనుకోవడం ప్రజా వ్యతిరేక చర్యగా భావిస్తున్నామన్నారు. మద్రాసు ప్రెసిడెన్సీలో ప్రవేశ పెట్టిన 1861 సెక్షన్ 46ను నేడు రాష్ట్రంలో అమలుకు తీసుకురావడం మూర్ఖత్వం అన్నారు. 75 ఏళ్ల క్రితం బ్రిటిష్ వారి చెర నుంచి విముక్తి కలిగి స్వతంత్ర దేశంగా వున్నప్పటికీ ఆనాటి చీకటి చట్టాలను నేటి ఆంధ్రప్రదేశ్లో ప్రవేశపెట్టడం నియంత పాలనగా పేర్కొనాల్సి వస్తుందని ఆయన అన్నారు.

వీధిలైట్లు మరమ్మతులు చేయించిన సర్పంచ్

విశాలాంధ్ర- వలేటి వారి పాలెం: మండలంలోని అమ్మపాలెం పంచా యతీ లోని అమ్మపాలెం, బంగారక్క పాలెం గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాలకు వీధి దీపాలు మరమ్మతులకు గురికా వటంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో స్పందిం చిన సర్పంచ్ చెన్నెబో యిన ఓబులు కొండయ్య, కార్యదర్శి రవికుమార్ ఆధ్వర్యం లో విద్యుత్ దీపాలు మరమ్మ తులు చేయించారు. గ్రామ సర్పం చ్ గా ప్రజలు ఎన్నుకున్నందుకు వారి సమస్యల పరిష్కా రమే తన లక్ష్యంగా సర్పంచ్ చెన్నెబోయిన ఓబులు కొండ య్య నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజల సమస్యల వివరాలు సేకరించి పరిష్కు రిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తూ ప్రజల అభిమానాన్ని పొందు తున్నారు. వీధి దీపాలు నిరంతరం వెలిగేలా పర్యవేక్షించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని విద్యుత్ సిబ్బంది ని కోరారు. సకాలంలో స్పందించి వీధిలైట్లు వెలిగేలా చూసిన పంచాయితీ సర్పంచ్ చెన్నెబోయిన ఓబులుకొండయ్య ని ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నెబోయిన ఓబులు కొండయ్య తో పాటు కార్యదర్శి రవికుమార్, నాయకులు చెన్నెబోయిన శ్రీనివాసు లు విద్యుత్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

సోమిరెడ్డిని శాలువాతో సన్మానించిన వైసీపీ నేత

విశాలాంధ్ర -మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు లో మాజీ మంత్రి సోమిరెడ్డిని వైసీపీ నాయకుడు దామోదర్ రెడ్డి గురువారం శాలు వా కప్పి సన్మానిం చా రు. రాబోయే రోజుల్లో టీడీపీ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని మాజీ మంత్రి సోమిరెడ్డి కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాలి రామకృష్ణా రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రాజకీయాలకతీతంగా పోరాటం అభినందనీయం

విశాలాంధ్ర - కోవూరు: కోవూరు చెరువు కలుజుపై బ్రిడ్జి నిర్మాణం ప్రజల దశా బ్దాల కల, నెం`వేర్చు టకై చేస్తున్న పోరాటం రాజకీయా లక తీతంగా అభినదనలు అని టిడిపి నాయకులు చేజర్ల వెంకటేశ్వ ర్లురెడ్డి అన్నారు. వర్షాకాలం మొదలు ప్రమాదాలు రహదారిగా ప్రయాణానికి ఇబ్బందిగా వుందని, అనేక మందికి ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలు నివారించవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. గతంలో బ్రిడ్జి ప్రయత్నానికి గతంలో ఇప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే కృషి జరిగిందని ఇప్పుడైనా స్థానిక ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి అటువంటి చొరవ చూపి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. రోజు ఈ రహదారి మీదుగా నెల్లూరు సిటీ కొవ్వూరు పట్టణాల్లో షాపుల్లోకి పనికి వెళ్లే పేదలు ఇబ్బందులు గురి కావడం రోజువారి ఆకుకూర వ్యాపారస్తులు రైతులు ఆటో కార్మికులు మూడు నెలలు వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బాబు గండవరపు శేషయ్య, వవ్వేటి మల్లికార్జునరెడ్డి, సోమ గోపాల్, హరి, వెంకటేశ్వర్లు, శివ, హరిబాబు , గాదిరాజు సుదయ, రమేష్, చాన్ భాషా పెద్దబ్బయ్య పాల్గొన్నారు.

90రోజుల్లో 50వేల గడపలు పూర్తి చేసిన ఎమ్మెల్యే ప్రసన్నకు ప్రశంస లతో భారీ కేక్ కటింగ్

విశాలాంధ్ర- కోవూరు: జగన్ సర్కార్ ఎంతో, ప్రతిష్టత్మకంగా చేపట్టిన నవ రత్నాలు పథకాలు అర్హులకు చేర వేయడం లో అవగాహన కల్పనకు గడప,

గడప కార్యక్రమం ద్వారా మాజీ మంత్రి, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇప్పటి వరకు 90రోజుల్లో 50వేల గడప లను తిరగడంతో కోవూరు లో వైసీపీ నాయకులు, అభిమా నులు గురువారం సత్రం వీధిలోని సాయిబాబా మందిరం వద్ద భారీ కేకును ప్రసన్న చేతులు మీదుగా కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత వైస్ జగన్ మోహన్ రెడ్డికే సాధ్యం అన్నారు, దేశములో ఏ ముఖ్య మంత్రి చెయ్యలేని పని ఏపీ లో జరగడం మన అదృష్టం అన్నారు. ఒక దేవుడిగా జగన్ ను ప్రజలు చూస్తున్నారని శాశ్వత ముఖ్య మంత్రి గా జగన్ ఉండాలని ప్రజలు ఆకాంక్షిస్తూ న్నారన్నారు. ఎక్కడికి వెళ్లినా మహిళలు తమకు అపూర్వ స్వాగతం పలుకు తున్నారని ప్రసన్న జగన్ ను కొని యాడారు. రాష్ట్ర ప్రజలు ఆశీస్సులు జగన్ కు మెండుగా ఉన్నాయని ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు. వైసీపీ నాయకులు అధికారులు, ప్రజా పతినిధులు సచివాలయం, సిబ్బంది వాలంటీర్స్ కష్టపడి పనిచేస్తున్నారని అందరిపై ప్రశంసల జల్లు కురిపించారు. కోవూరు నియోజకవర్గం లో 1లక్ష,7వేలు గడపలు ఉన్నాయని ఇందులో 50వేలు పూర్తి చేసిన సందర్భంగా కేకును తినిపించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఎబి చైర్మెన్ దొడ్డం రెడ్డి నిరంజన్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణ రెడ్డి, వైసీపీ జిల్లా నాయకులు నల్లపరెడ్డి రాజేంద్ర కుమార్ రెడ్డి, రాహిన్ కుమార్ రెడ్డి రజిత్ కుమార్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, తదితరులు, జడ్పీటీసీ శ్రీలత, ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ శివుని నరసింహులు రెడ్డి, డిఎల్‌డిఎ డైరెక్టర్ కాటం రెడ్డి దినేష్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మి నారాయణ, ఉపసర్పంచ్ అహ్మద్, కో ఆప్షన్ సభ్యులు, జుబేర్, ఎంపీడీఓ శ్రీహరి ఇరిగేషన్ డీ ఇ, మధు, ఎడి సతీష్, తహశీల్దార్ పద్మజ, బొందెల రాష్ట్ర సంగం చైర్మన్, కిషోర్ సింగ్, సచివాలయం సిబ్బంది, అనూప్ రెడ్డి మోషా, ప్రజా పతినిధులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం: ఆరుద్ర నక్షత్రం సందర్భంగా స్వామికి శుక్రవారం జన్మ నక్షత్రం ఉదయం 7.30 గ.లకు మల్లికార్జున స్వామి వారికి తిరుచా ఉత్సవం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 10 గంటలకు స్వామికి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా అభిషేకం నిర్వహిస్తారు. స్వామికి అత్యంత వైభవంగా వేద పండితులు రుత్వి కులచే నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు తిలకించ వచ్చు. స్వామి వారి అభిషేకంకు వినియోగించిన అన్నప్రసాదంను, స్వామి వారి ప్రసాదమును భక్తులు స్వీకరించవచ్చును.

క్రీడాకారులకు సత్కారం

విశాలాంధ్ర-నెల్లూరు: జాతీయస్థాయి క్రీడాకా రులను కందుకూరు ప్రకాశం ఇంజి నీరింగ్ కాలేజీ విద్యార్థినీ, విద్యా ర్థులు సత్కరించింది. బుధవారం కళాశాలలో కందుకూరు ఇంజినీరింగ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల హాకీ గోల్‌కీపర్‌గా ఎంపికైన పి. నందిని, టార్గెట్ బాల్ 8వ సబ్ జూనియర్ జాతీయస్థాయి పోటీలకు రజిత పథకం సాధించిన క్రీడాకారులు జి రవిచంద్ర, కె అశోక్‌లను కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య సన్మానించారు. ఈ సందర్భంగా కంచర్ల రామయ్య మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడం వారికి ఆర్థికంగా సహాయం చేసిన క్రీడాకారులు ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధిస్తారని, తద్వారా దేశానికి పథకాలు సాధించగలరని చెప్పారు. ప్రతే ఏడాది విద్యారంగంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన వారికి, క్రీడల్లో పథకాలు సాధించిన వారిని ఆహ్వానించి వారిని సన్మానం చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్, టెక్నికల్ డైరెక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్, జూనియర్ కళాశాల పిడి టీ సుబ్బారావు, టార్గెట్ బాల్ కోచ్ ఎం కామరాజు, ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల అకాడమిక్ ఇన్చార్జి ఎస్ఎం మీరావాలి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

జివో నెం 1 రద్దు చేసే వరకు ఉద్యమిస్తాం: కంచర్ల శ్రీకాంత్

విశాలాంధ్ర-నెల్లూరు: ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా అర్ధరాత్రి తీసుకుని వచ్చిన జివో నెం1ను రద్దు చేసే వరకు రాష్ట్రంలోని అన్ని పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జివొ నెం 1 రద్దు చేయాలని కోరుతూ టీడీపీ ఆధ్వర్యంలో కందుకూరులో నిరసన తెలియజేశారు. తొలుత పార్టీ కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున్న టీడీపీ నాయకులు , కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించాలని భావించారు. అయితే ఎక్కువ మందికి అనుమతిలేదని పోలీసులు అనుమతించ కపోవటంతో పోలీసులు , టీడీపీ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో కొంత సేపు పోలీసులకు టీడీపీ నాయకులు, కార్యకర్తల మధ్య ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది.దీంతో కంచర్ల శ్రీకాంత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీసు వ్యాన్‌లోకి ఎక్కించారు. కంచర్ల శ్రీకాంత్ అక్రమ అరెస్టును నిరసిస్తూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరసనకు దిగారు. పోలీసుల వ్యాన్‌కు అడ్డంగా కుర్చోవటంతో పోలీసులు చేసేంది ఏమిలేక కంచర్ల శ్రీకాంత్‌ను వ్యాన్‌నుంచి దించ్చి పార్టీ కార్యాలయంనకు తరలించారు. టీడీపీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జివో నెం 1ని దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్య నిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజక వర్గం తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల వెంకట సుబ్బారావు, నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కృష్ణ, నియోజవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, నియోజవర్గ ఐటీడీపీ కోఆర్డినేటర్ షేక్ మున్నా, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు వెంకటకృష్ణ, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, నియోజవర్గ ముస్లిం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్, పార్టీ నాయకులు ముచ్చు శ్రీను, వడ్డెళ్ళ రవిచంద్ర, సరిత కంసాని మయూరి, రాధ, అంచుపోగు వాసు, తొట్టెంపూడి మాల్యాద్రి, బద్దిపూడి శిఖామణి, మణికే మాల్యాద్రి, జడ రవీంద్ర, లింగాబత్తిన మాల్యాద్రి, చింతల సింగయ్య, పూరిమిట్ల మాల్యాద్రి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

దళిత యువకునిపై దాడి కేసులో హత్యాయత్నం సెక్షన్ నమోదు చేయాలి

- బాధితున్ని ఫోన్లో బెదిరించి, దాడికి ప్రోత్సహించిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి
- సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కరవది భాస్కర్

విశాలాంధ్ర - కావలి : దగదర్తి పెట్రోల్ బంక్ లో పని చేస్తున్న దళిత విద్యార్థి గోచిపాతల తేజ పై విచక్షణారాహితంగా దాడి చేసి, దుడ్డు కర్రతో చంపే ప్రయత్నం చేసిన మహేష్ నాయుడి పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని సి. పి. ఐ (ఎం. ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కరవది భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార అహంకారంతో, కుల ఉన్మాదంతోనే దళిత విద్యార్థి పై అత్యంత పాశవికంగా దాడి జరిగిందన్నారు. మహేష్ నాయిడు చేసిన దాడి దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ కూడా పోలీసులు నిందితుడిని కాపాడడానికి కేసును నీరు కార్చుతు న్నారన్నారు. దుడ్డు కర్రతో తీవ్రంగా కొడుతున్న దృశ్యం కనపడుతున్నా ఎందుకు హత్యాయత్నం కేసు నమోదు చేయడం లేదన్నారు. మహేష్ నాయుడు దాడికి ముందు, స్థానిక ఎస్సై కూడా మహేష్ నాయుడు నీకు తెలియదాంటారా అని తేజను ఫోన్లో బెదిరించినందువలనే, ఆ పోలీసు అండ చూసుకునే దాడికి తెగబడ్డాడన్నారు. కనుక తేజను ఫోన్లో బెదిరించిన ఎసై పై కూడా కఠినమైన చర్యలు తీసుకోవా లన్నారు. దళితులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే దాడికి ప్రోత్సహం ఇవ్వడం మరింత దారుణమన్నారు. కావలి నియోజక వర్గంలో అధికార పార్టీ అండదండలతో దళితుల పైన నిరంతరం దాడులు జరుగుతూనే ఉన్నాయిన్నారు. దళితులు వై.సి.పి కి ఓట్లేసిన పాపానికి దాడులు, హత్యలు, బహుమ తులుగా అధికార పార్టీ ఇస్తుందన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ దళితులపై దాడులకు స్వస్తి పలకాలని, లేని పక్షంలో ఇదే దళితులు అధికార పార్టీని చెత్త బుట్టలోకి విసరడం ఖాయ మన్నారు. కావలిలో శాంతి భద్రతలు విఘాతం కలగకుండా పని చేయాల్సిన పోలీసు వ్యవస్థ అధికార పార్టీకి పని చేయడం సరి కాదన్నారు. శాంతి భద్రతలు దిగజారితే అందుకు పోలీసులే కారణమవ్వడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. అందువలన నిందితుల పట్ల కఠిన వైఖరి ఉండాలన్నారు. తక్షణమే మహేష్ నాయుడు పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్ చేస్తుందన్నారు.

బీస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని గుండెమడుగుల దేవదానం హాస్పిటల్ నందు బలిజ ఎంప్లాయిస్ అభ్యుదయ సేవా సమితి (బీస్) క్యాలెండర్ ను గురువారం ఆవిష్క రించారు. బీస్ వ్యవ స్థాపకులు, గౌరవాధ్యక్షులు నాగిశెట్టి శ్రీనివాసరావు, అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రముఖ వైద్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్. ఎస్. ప్రభాకర్ నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేసి 'బీస్' నూతన క్యాలెండర్-2023 ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ నాయుడు ని 'బీస్ ' కార్య నిర్వాహకులు, సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ బలిజ ఉద్యోగులందరూ ఒకే వేదికగా ఏర్పడి, కులాలకు అతీతంగా ప్రత్యేకంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయడం, ముఖ్యంగా కోవిడ్-19 విపత్కర పరిస్థితుల్ల ప్రజలకు అనేక సేవలు అందించడం, అదేవిధంగా ఈరోజు ఈ నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో నన్ను భాగస్వామిని చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సంస్థ సేవలు ఎంతో ఉన్నతంగా ఉన్నాయ ని, తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఈ సమితికి ఉంటుందని తెలిపారు. 'నాగిశెట్టి శ్రీనివాసరావు, తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏ ఒక్కరి నుండి ఒక్క పైసా కూడా విరాళంగా ఆశించకుండా సభ్యులు అందించే ఆర్థిక వనరులతోనే ఈ సేవా కార్యక్రమాలను నిరాటంకంగా కొన సాగి స్తున్నా మన్నారు. సభ్యులందరి ఆమోదంతో ఈరోజు ప్రభాకర్ నాయుడు ని బలిజ ఎంప్లాయిస్ అభ్యుదయ సేవా సమితి గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగిశెట్టి. వెంకట సతీష్, కోశాధికారి బండికోటి చలపతిరావు, హాస్పిటల్ పిఆర్వో ఆనంద్, 'బీస్ ' ఉపాధ్యక్షులు డాక్టర్ చిగురుపాటి శ్రావణ్ కుమార్, పర్వతరెడ్డి వెంకట నాగ సుధాకర్, గుణదల శివయ్య, సంయుక్త కార్యదర్శిలు గాదిరెడ్డి హరినాథ్, చెరుకూరి ప్రభాకర్ రావు, సభ్యులు అలహరి ఆదిమూర్తి, కత్తి శ్రీనివాసులు, అమిరిశెట్టి హజ రత్తయ్య పాల్గొన్నారు.

యువత జర్నలిజంపై అభిరుచి పెంచుకోవాలి

- ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సమాజహితం కోసం యువత జర్నలిజంపై అభిరుచి పెంచుకోవాలని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.జిల్లా పర్యటనలో భాగంగా గురువారం మధ్యాహ్నం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుకు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ సుందరవల్లి, రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి, జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి వెంకటేశ్వర ప్రసాద్, ఆర్డీవో మలోల, ప్రిన్సిపాల్ విజయానంద్ తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జర్నలిజం- విలువ లపై విద్యార్థులతో ప్రత్యేకంగా నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు పాల్గొని జర్నలిజంకు సంబంధించి విద్యార్థు లు అడిగిన అనేక ప్రశ్నలను నివృత్తి చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఉపాధి అవకాశాలు గల జర్నలిజం వైపు యువత అభిరుచి పెంచుకొని, సమాజానికి ఉపయోగపడేలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాల కంటే జర్నలిజం ఎంతో విలువైనదని, నిజాయితీగా ప్రజలకు సేవ చేసే అవకాశం ఈ రంగం ద్వారా లభిస్తుందన్నారు. పత్రికలు పక్షపాత ధోరణి వీడి వాస్తవాలను ప్రజలకు తెలుపాలని, ప్రభుత్వంలో ఉండే లోపాలను ఉన్నవి ఉన్నట్లు తెలియ జేయాలని, అవాస్తవాలు ప్రచురిస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ధోరణి వీడాలని సూచించారు. యువత సమాజం లో జరిగే మంచి చెడులను గ్రహించి వాస్తవాల వైపు పయ నించాలని, ఇదే నిజమైన జర్నలిజమని సూచించారు. సమా జంలో జరిగే వాస్తవాలను తెలియజేయడమే మీడియా ప్రధాన కర్తవ్యం అని, దానిని విస్మరించ రాదన్నారు. అన్ని విశ్వ విద్యాలయాల్లో జర్నలిజం కోర్సు కు సంబంధించి ప్రత్యేక దృష్టి సారించామని, విద్యార్థులకు సులభంగా ఉండేలా వ్యవ హారిక భాషలో జర్నలిజం కోర్సులను రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో విశ్వవిద్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీలో ప్రజాస్వామ్యం లేదు: మాజీ మంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర- మనుబోలు: ఏపీలో ప్రజాస్వామ్యం లేదని మాజీ మంత్రి సోమిరెడ్డి విమర్శించారు. గురువారం ఆయన మనుబోలు మండలం కొమ్మలపూడి గ్రామ టిడిపి సీనియర్ నాయకులు మన్నెమాల శేషురెడ్డిని పరామర్శించి అనంతరం చెరుకుమూడి సచివాలయాన్ని సందర్శించారు. అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ని సొంత నియోజకవర్గంలో అడ్డుకున్న తీరును దేశం మొత్తం గమనిస్తోందని, కొందరు పోలీసులు జగన్మోహన్ రెడ్డికి ఊడిగం చేస్తున్నారని విమర్శిం చారు.చంద్రబాబు రోడ్ షోను అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. కొమ్మలపూడి చెరుకుమూడి గ్రామాలరైతులు తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు విత్తనాలు ఇవ్వలేదని విమర్శించారు. మంత్రి నియోజకవర్గంలోనే రైతులకు నష్టపరిహారం అందకపోవడం సిగ్గుచేటు అన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి గడపగడపకు తిరిగి దండాలు పెట్టి వెళ్లిపోవడమా అని మంత్రి కాకానిని విమర్శించారు. రాష్ట్రంలో మంత్రులు జగన్ కార్యాలయ గుమాస్తా ల్లాగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఒక్క నెల్లూరు జిల్లాలోని రైతులకు గిట్టుబాటు ధర లేక 3,000 కోట్లు నష్టపోయారని అదేవిధంగా సర్వేపల్లి నియోజక వర్గంలో గిట్టుబాటు ధర లేక 800 కోట్లు రైతులు నష్టపోయారని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన మూడున్నర ఏళ్ల కాలంలో రైతులు పతనమయ్యారని విమర్శలు గుప్పిం చారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నిద్ర లేకుండా రైతుల కోసం పనిచేశామని గుర్తు చేశారు. రాష్ట్రం లో యూరియా కొరత ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తుందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం విత్తనాలు అందించడంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిస్థాయిలో విఫలమయ్యారని విమర్శిం చారు. జగన్మోహన్ రెడ్డి ప్రజా జీవితంలో విలువలతో కూడిన రాజకీయం చేయాలని సూచిం చారు. మండల అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి ,మస్తాన్ నాయుడు, బొమ్మి సురేంద్ర, మధు నాయుడు, వెడిచర్ల వెంకటరమణ రెడ్డి, సానె వెంకట రమణయ్య, చల్ల గిరి ప్రసాద్, శివుడు రాజా గౌడ్ ,తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదే:మంత్రి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు అందచేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం సర్వేపల్లి నియోజక వర్గం, పొదలకూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పొదలకూరు మండలంలో కొత్తగా పింఛన్లు మంజూరైన 320 మంది పింఛను లబ్ధిదారులకు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పింఛన్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు అందచేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్ మంజూరు చేస్తుందన్నారు. అందులో భాగంగా పొదలకూరు మండలంలో కొత్తగా 321 మందికి పింఛన్లు మంజూరు చేసి ఈ రోజు సంబంధిత లబ్ధిదారులకు ఇస్తామని మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.250 వంతున పింఛన్ ను పెంచుతూ 2023, జనవరి నెల నుండి రూ.2500 నుండి రూ.2750 కు పెంచారని మంత్రి తెలిపారు. జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు 3,03,472 మందికి పింఛన్లు ఇస్తుండగా, 12,332 మందికి కొత్తగా మంజూరు చేశారని, పింఛన్ రూపంలో ప్రతి నెలా 87 కోట్ల 70 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారని మంత్రి వివరించారు. సర్వేపల్లి నియోజక వర్గంలో 38124 మందికి పింఛన్లు ఇస్తుండగా, 1423 మందికి కొత్తగా మంజూరు చేయడం జరిగిందని, మొత్తం 39,547 మందికి పింఛన్ రూపంలో ప్రతి నెలా 11.05 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని వివరించారు. పొదలకూరు మండలంలో 9817 మందికి పింఛన్లు ఇస్తుండగా, 320 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేశారని, మొత్తం 10,137 మందికి పింఛన్ రూపంలో ప్రతి నెలా 2.84 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. గతంలో 2019 కు ముందు రాష్ట్ర వ్యాప్తంగా 39 లక్షల మందికి పింఛన్లు ఇస్తూ నెలకు 400 కోట్ల రూపాయల వంతున సంవత్సరానికి 4,800 కోట్ల రూపాయలు ఖర్చు చేసేవారని మంత్రి తెలిపారు. 2023 జనవరి 1వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా 64.06 లక్షల మందికి పింఛన్లు ఇస్తూ నెలకు 21,180 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ సాంబశివారెడ్డి, పొదలకూరు ఎంపిపి సుబ్బరాయుడు, జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, తహశీల్దారు ప్రసాద్, ఎంపిడిఓ నగేష్ కుమారి, మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

రెవెన్యూ వసూళ్లను వేగవంతం చేయండి: కమిషనర్

విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్: నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తి పన్ను, కమర్షియల్ భవనాల పన్నుల వసూళ్లకై రెవెన్యూశాఖకు నిర్దేశించిన లక్ష్యాలను వేగ వంతంగా పూర్తి చేయాలని కమిషనర్ హరిత రెవెన్యూ అధికారులకు సూచించారు. నెల్లూరు నగర పాలక సంస్థ రెవెన్యూ శాఖ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రెవెన్యూ అధికారులు పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని, ఇప్పటికీ డిమాండ్ నోటీసులు జారీ చేయని కమర్షియల్ భవనాలను గుర్తించి వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. నగర పాలక సంస్థ అద్దె షాపుల కేటాయింపులను ఆన్లైన్ లో అప్డేట్ చేసి వివరాలను పారదర్శకంగా ఉంచాలని, ఖాళీగా ఉన్న షాపులను వెంటనే అద్దెకు ఇవ్వాలని కమిషనర్ ఆదేశించారు. షాపుల అద్దెను క్రమంతప్పకుండా ప్రతీ నెలా వసూలు చేయాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా ప్రతీ భవనాన్ని పన్ను పరిధిలోకి తీసుకొచ్చి, డిమాండ్ నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పారిశుధ్య నిర్వహణ పనుల యూజర్ చార్జీల వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు. పన్ను వసూళ్ళలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించి కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు అధికారులంతా కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హత వున్న ప్రతిఒక్కరికి పింఛన్లు: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హత వున్న ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయడం జరుగుచున్నదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజక వర్గం, తోటపల్లి గూడూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో తోటపల్లిగూడూరు మండలంలో కొత్తగా పింఛన్లు మంజూరైన 289 మంది లబ్ధిదారులకు మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డి పింఛన్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హత వున్న ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయడంతో పాటు, ఏ రాష్ట్రంలో లేనివిధంగా పెద్ద ఎత్తున పింఛన్ల ను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. గత ప్రభుత్వంలో వివిధ రకాల సామాజిక పెన్షన్లు 39 లక్షల మందికి నెలకు 400 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుత జగనన్న ప్రభుత్వం 64 లక్షల మందికి 1765 కోట్ల రూపాయలు ప్రతి నెలా ఖర్చు చేయడం జరుగుచున్నదన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ల కొరకు సంవత్సరానికి 4,800 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే, నేడు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి దాదాపుగా 21,200 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో 62,500 కోట్ల రూపాయలు పేదల పింఛన్ల కోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా పెద్దఎత్తున పింఛన్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఇచ్చిన వాగ్దానం మేరకు పెన్షన్ పెంచుతూ రూ.2 వేల నుంచి ప్రతి సంవత్సరం రూ.250 లు వంతున పెంచుతూ 2023 జనవరి 1వ తేదీ నుండి నూతన సంవత్సరం కానుకగా రూ. 2750లకు పెంచి ఇస్తున్నామని మంత్రి అన్నారు. జిల్లాలో వున్న చుక్కల భూముల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి గోవర్ధన్ రెడ్డి, కొబ్బరి మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, తహశీల్దార్ హమీద్, ఎంపిడిఓ హేమలత, మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మిక సమస్యలు పరిష్కరించాలి
రాష్ట్ర అధ్యక్షులు రంగనాయకులు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీలో మున్సిపల్ కార్మిక సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ రంగనాయకులు మాట్లాడుతూ వేతనం నుండి రికవరీ చేసిన ఇపిఎఫ్ అమౌంట్ కార్మికుల ఖాతాలోకి నేటికీ జమ కావడం లేదు. కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఈపీఎఫ్ బకాయిని వెంటనే కార్మిక ఖాతాలోకి జమ చేయాలని, రిటైర్మెంట్ కార్మికులకు ఈపీఎఫ్ అమౌంటును పూర్తి స్థాయిలో కార్మికులకు ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ కార్మికులకు గ్రాడ్యుటీ ఇవ్వాలని, టెక్నికల్ వర్క్ చేసే ప్రతి కార్మికుడికి టెక్నికల్ జీతం ఇవ్వాలని, కార్మికులకు ఆరోగ్య భద్రత, ఈఎస్ఐ హెల్త్ కార్డులను మంజూరు చేయాలన్నారు. 62 సంవత్సరాలు నిండిన కార్మికులను విధులలో నుండి ఆపివేసిన క్రమంలో వారి కుటుంబం పోషణ కోసం ఒకరిని ఉద్యోగంలోకి తీసుకోవాలన్నారు. చనిపోయిన కార్మికుల కుటుంబంలో నుంచి కూడా ఒకరికి ఉద్యోగాన్ని కల్పించాలన్నారు. వారికి సంబంధించిన ఈపీఎఫ్ బకాయి వెంటనే ఇప్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, శానిటేషన్ కార్మికులకు దుస్తులు, గ్లౌజులు, మాస్కులు, చెప్పులు, కొబ్బరి నూనె ఇవ్వాలని కోరారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు జాన్ మాట్లాడుతూ కరోనా కాలంలో ఆరోగ్యం బాగాలేక విధులకు రాలేని కార్మికులను పి చిన్నయ్యని విధుల్లోకి తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కాంటాక్ట్ కార్మికుల పర్మినెంట్ చేస్తామన్న ప్రభుత్వం నేటికీ పర్మినెంట్ చేయకుండా పోవడం దారుణం అంటూ కార్మిక సమస్యల పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని, లేదంటే ఉద్యమ బాట తప్పదని ఆయన హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి జి కిషోర్, గౌరవ అధ్యక్షులు ఎం అంకయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ నాగరాజు, మున్సిపల్ కార్మిక నాయకులు హజరత్తయ్య, మునీర్ బాబు, పెంచలయ్య, చెంచయ్య, తదితర కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పాలనా? లేక బ్రిటిష్ పాలనా?: టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్‌లో అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఎన్నుకోబడిన ప్రజాస్వామ్య పాలనా లేక బ్రిటిషువారు భారతీయు లను అణిచి వేయడానికి రచించిన శాసనాలా?' అని రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి పెళ్లకూరు శ్రీని వాసు లు రెడ్డి ప్రశ్నించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎప్పుడో 1852లో భారతీయులను అణిచి వేయడానికి తెచ్చిన జీ.ఓ ను ఇప్పుడు అమలు పరచడం ఏంటి జగన్ రెడ్డి? లని నిలదీశారు. జగన్ రెడ్డి తాత రాజా రెడ్డి బ్రిటిష్ వాళ్లకి గులాంగిరి చేయడంవల్లే వాళ్ల నుండి పేటెంట్ రైట్స్ పొందినట్టున్నాడని, అందుకే కొత్త సంవత్సరంలో జీ.ఓ నెంబర్ 1 అనే చీకటి జీ. ఓ ను జారీ చేసి రాక్షస ఆనందాన్ని పొందుతున్నాడన్నారు. జగన్ రెడ్డి తిరగాలంటే వేల మంది పోలీసులు, అదే నారా చంద్రబాబు నాయుడు ప్రజల లోకి వెళ్లాలంటే నో పోలీస్, ఒక జెడ్ ప్లస్ 1212 కేటగిరి సెక్యూరిటీ ఉన్న వి ఐ పి కి కల్పించే భద్రత ఇదేనా ?పోలీసులు గుర్తుంచుకోవాలని, ఇది ప్రజాస్వామ్యం గల దేశంలో ఉన్న రాష్ట్రం, ప్రజలు కట్టిన పన్నులతో మీరు జీతాలు అందుకుంటున్నారు, మీకేమైనా జగన్ రెడ్డి జేబులోనుండి లేక వాళ్ళ ఇంట్లో నుండి జీతాలు ఇస్తున్నాడా ?తస్మాత్ జాగ్రత్త ఎప్పుడు ఒకేలా ఉండదు అధికారాలు మారుతూ ఉంటాయని, నిన్న కుప్పం లో ప్రభుత్వం అహంకార ధోరణితో జరిగిన జరిపించిన సంఘటన అత్యంత హేయం అన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా అప్పన ఏడుకొండలు ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరులోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన నెల్లూరు జిల్లా ఫ్యాప్టో కార్యవర్గం ఎన్నికలలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అప్పన ఏడుకొండలు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితు లలో ఫ్యాప్టో నూతన కార్యవర్గం ఎన్నిక అత్యంత ఆవశ్యకమని, నెల్లూరు జిల్లాలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ఎన్నో క్రియాశీలక చైతన్య కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రంలోనే నెల్లూరు ఫ్యాప్టో కు గుర్తింపు వచ్చేలా అందరం కలిసికట్టుగా పనిచేస్తామని వారు తెలిపారు. తనను, తన పనితీరును ప్రోత్సహిస్తూ నేటి ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా ఎన్నిక కావడానికి సహక రించిన ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు రాజమనోహర్‌కి, రాష్ట్ర కార్యదర్శి అశోక్‌బాబుకి, ఇతర ఎస్టీయూ కార్యకర్తలకు, నాయకులకు పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా శక్తికి మించి పనిచేస్తానని ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా ఎన్నికైన ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు ఘంటాపథంగా ప్రకటించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇందిరా భవన్లో సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా నెల్లూరు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నం లతారెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఆస్తుల పరిరక్షణ కమిటీ ఛైర్మన్, నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఏటూరి శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కొండా అనిల్ కుమార్, మైనారిటీ అధ్యక్షుడు షేక్ అల్లావుద్దీన్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పప్పర్తి గణేష్ బాబు, సోషల్ మీడియా ఇంఛార్జీ షేక్ హుస్సేన్, మాజీ కోవూరు మండలాధ్యక్షుడు నల్లంబాక మోహన్ రెడ్డి, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మంజుల, బుచ్చి మండలాధ్యక్షుడు బిట్టా కిషోర్ బాబు, షేక్ రిజ్వానా, హాజీ హనీఫ్, షేక్ సాజిద్ అలీ, అలీమా పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కరేడు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-ఉలవపాడు:మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అవుల శ్రీనివాస రావు తెలిపారు. ఇటీవల సింగరాయకొండ లో జరిగిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14 ,17 మంది బాల బాలికల ఎంపిక పోటీలలో పాఠశాలలో 10 వ తరగతి చద్నుతున్న కాటం దుర్గారావు, చేవూరి తిరుపతయ్య, 9 వ తరగతి చదువుతున్న కటారి తేజ అండర్ 17 బాలుర విభాగంలో జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగుబోయిన శ్రీనివాసులు చెప్పారు. వీరు ఈ నెల 20 వ తేదీ నుండి 22 తేదీ వరకు కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ బొడ్డు శ్రీధర్ రెడ్డి, గ్రామస్తులు అభినందించారు.

ఫ్యాప్టో జిల్లా కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 1938 జిల్లాశాఖ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) నూతన జిల్లా కార్యవర్గాన్ని ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు డిటిఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్వి రమణయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. జిల్లా ఫ్యాప్టో చైర్మన్ గా ఎ.సురేంద్ర రెడ్డి (ఏపీటీఎఫ్ 1938), సెక్రటరీ జనరల్ గా చిట్టేటి రమేష్(బిటిఎ),కో చైర్మన్ లు పి.మురళీకృష్ణ (డిటిఎఫ్) ,యస్.డి.హమీద్(ఆర్‌యుటిఎ), డిప్యూటీ సెక్రటరీ జనరల్గా వి.వి.శేషులు (యుటిఎఫ్),ఎ.ఏడుకొండలు(ఎస్‌టియు), సి.హెచ్.హజరత్ (ఏపిటిఎఫ్ 257), కార్యదర్శులుగా సి. హెచ్.చలపతి(హెచ్ఎంఎ), కె.మధు సూదనరావు(ఏపిపి టిఎ)లను ఎన్నుకు న్నారు. ఈ సమావేశానికి 9 ఉపాధ్యాయ సంఘాలు హాజరయ్యాయి. ఈ సమావేశంలో మరో రాష్ట్ర ఫ్యాప్టో నాయకులు , ఎపిటిఎఫ్1938 రాష్ట్ర ప్రధానకార్యదర్శి యస్.చిరంజీవి, (బిటిఎ) రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ పల్లం వేణుగోపాల్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యన్.నవకోటేశ్వర రావు, వివిధ సంఘాల నాయకులు హాజరయ్యారు.

సీనియర్ జర్నలిస్ట్ ను పరామర్శించిన: మాజీ మంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు సీనియర్ జర్నలిస్ట్ జగదీష్ సోదరి రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే.. ఈ క్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి జర్నలిస్ట్ జగదీష్ ను కలిసి సోదరి మృతి గల కారణాలను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పి తన సానుభూతిని సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల రామిరెడ్డి, గాలి రామకృష్ణారెడ్డి, టిడిపి నాయకులు ఉన్నారు.

అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు ర్యాలీలు నిర్వహించరాదు: సీఐ

విశాలాంధ్ర-రాపూరు: పోలీసుల అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు,రోడ్ షోలు, ర్యా లీలు నిర్వహించ రాదని, నిర్వహిస్తే చర్యలు తప్ప వని రాపూరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగ మల్లేశ్వరరావు తెలిపారు. రాపూరులోని సర్కిల్ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంట లకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్ఐ క్రాంతి కుమార్ తో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎవరైనా, ఎక్క డైనా సభలు, సమావేశాలు, రోడ్ షోలు నిర్వ హించాలంటే తప్పని సరిగా ఎస్పీ సీహెచ్ విజయరావు అనుమతి తీసుకోవాలని, అలా కాకుండా పోలీసు నిబంధనలను ఉల్లంఘిస్తే ఏపీ పోలీస్ 1861 చట్టం ప్రకారం నిర్వాహకులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా సమావేశాలను నిర్వ హించాలంటే బహిరంగ ప్రదేశాలు, రాష్ట్ర జాతీయ రహదారులపై కాకుండా ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేసుకుని ముందస్తు పోలీసు అనుమతులు తీసుకోవాలని, పోలీసు నిబంధనల మేరకే ఆ సభలు కూడా నిర్వహించు కోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన నిర్వాహకులపై కేసులు కూడా నమోదు చేయాల్సి వస్తోందని తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సీఐ నాగమల్లేశ్వరరావు తెలిపారు.

గడప గడపకు మన ప్రభుత్వంను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండ లం లోని అయ్యవారిపల్లి సచివాలయం పరిధిలోని అయ్యవారిపల్లి పంచా యతీ లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని మండల వైసీపీ నాయకులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 8.30 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం జరుగుతుందని ఈ కార్యక్రమంకు స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొని గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్ర మాలను వివ రించ నున్నారన్నారు. మండలంలోని జడ్పిటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్ లు అన్ని గ్రామాల నుండి నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అయ్య వారిపల్లి గ్రామ పంచాయతీ ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరుతు న్నామన్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు వలేటివారిపాలెం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా పెంచిన పింఛన్‌లను శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదుగా పింఛన్ల పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, ఎంపిటీసీలు, వైయస్సార్ నాయకులు, కార్యకర్తలు, నూతన పింఛన్ లబ్ధిదారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైసీపీ నాయకులు కోరారు.

టిడిపి సిటీ ఇంచార్జీ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కోలుకోవాలని మత పెద్దలు ప్రార్ధన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు ఇక్బాల్ అధ్వర్యంలో కోటంరెడ్డి కోలుకోవాలని ప్రార్ధనలు చేశారు. త్వరగా కోలుకుని ప్రజా క్షేత్రం లోకి రావాలని ఆకాంక్ష నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ.. వారి సమస్యలపై పోరాటం చేస్తున్న టిడిపి సిటీ ఇంచార్జీ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి త్వరగా కోలు కోవాలని మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మోయినుద్దిన్ అన్నారు. సిటీ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో మత పెద్దలతో కోటంరెడ్డి నివాసంలో ప్రార్ధనలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఆకతాయి చేతిలో గాయపడ్డ కోటంరెడ్డి ఆరోగ్యం త్వరగా కుదుట పడాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం సిటీ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కోసం శ్రీనివాసులు రెడ్డి విశేష కృషి చేశారని తెలిపారు. అలాంటి మంచి మనిషికి అల్లా ఆశీస్సులు ఉండేందుకు ఆయన నివాసంలో ప్రార్దనలు చేశామని వెల్లడించారు.

ఎంఏంసి చైర్మన్ రాధా కృష్ణా రెడ్డికి అభినందనలు

విశాలాంధ్ర- కోవూరు: కోవూరు ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధా కృష్ణా రెడ్డికి బొకేలతో పశు సంవర్ధక శాఖ వైద్యులు గురువారం అతిథి గృహంలో, డాక్టర్ సోమయ్య బృందం తో రాధా కృష్ణ రెడ్డికి నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మెన్ వారికి కూడ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఉన్నారు.

నేడు బ్రాహ్మణక్రాకలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి..'

విశాలాంధ్ర -జలదంకి: నేడు బ్రాహ్మణ కరాక లో టీడీపీ ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఒంటేరు జయచంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఉదయగిరి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు, చంచల బాబు యాదవ్, కంభం విజయరామిరెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. ఉదయగిరి నియోజకవర్గ, జలదంకి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్, బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు, పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి సన్మానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులుగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని నియమించడంతో కావలి ఏఎంసీ చైర్మన్ పి. సుకుమార్ రెడ్డి గురువారం సాయంత్రం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భం గా గిరిధర్ రెడ్డికి శాలువా వేసి సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,గిరిధర్ రెడ్డి కి పోలేరమ్మ తల్లి గ్రామ ఉత్సవానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.

అన్నదాన సేవకు ఆర్యవైశ్య మహిళల చేయూత

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్య వైశ్య మహిళ సంఘం సభ్యురాలు ఎమ్. లీలా దీప హ్యాండ్స్ ఆన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి రోజూ నిర్వహి స్తున్న అన్నదాన సేవా కార్యక్రమానికి తమ వంతు సాయంగా 12 రైస్ బస్తాలను శ్రీదేవీ రైస్ మిల్ స్టోన్ హౌస్ పేటలో అందించారు. ఈ కార్యక్ర మాన్ని ఆర్య వైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలు గుండ్లపల్లి పద్మప్రియ ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ దేవీ రైస్ మిల్ యజమాని సతీష్, శ్రీమన్నా రాయణ, హ్యాండ్స్ ఆన్ ఫౌండర్ రమేష్, వాలంటీర్ నందిని పాల్గొన్నారు.

జీ తెలుగులో సూపర్‌హిట్ సినిమా బింబిసార సరికొత్త సీరియల్ 'చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి' ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఏడాదిలో అద్భుతమైన సీరియల్స్,సూపర్‌హిట్ సినిమాలతో తెలంగాణ ఆంధ్రపదేశ్ రాష్ట్రాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది జీ తెలుగు. ఇప్పుడు కొత్త ఏడాది 2023లో కూడా ఆడియన్సుకు అద్భుతమైన ఎంటరుటైన్‌మెంట్ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇందుకోసం ఓ సరికొత్త సీరియల్ని ప్రారంభిస్తోంది. అలాగే సూపర్హిట్ సినిమా బింబిసారను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం చేయబోతోంది. ఈ సినిమాను జనవరి 8, 2023 సాయంత్రం 6 గంటలకు ప్రసారం చేస్తోంది. సినిమా కథ విషయానికి వస్తే బింబిసారుడు మహాక్రూరుడు. అధికారమే పరమావధిగా త్రిగర్తల సామ్రాజ్యాన్ని పరిపాలిస్తుంటాడు. చివరికి తన సొంత తమ్ముడైన దేవదత్తుడిని కూడా అధికారం కోసం చంపేయాలని చూస్తాడు. అతడి నుంచి తప్పించుకుని బయటపడ్డ దేవదత్తుడు.. తనకు అనుకోకుండా దొరికిన మాయ అద్దం సాయంతో తన సోదరుడి అడ్డు తొలగించుకుని తండ్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాన్నిపరిపాలించడం మొదలు పెడతాడు. మాయ అద్దం వలన బింబిసారుడు ఎక్కడికి వెళ్లాడు? అతనికి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? ధన్వంతరిని దక్కించుకోవాలన్న దుష్టుల ఆకాంక్ష ఫలించిందా అనేది మిగిలిన కథ. కల్యాణ్‌రామ్, కేథరిన్ త్రెసా హీరోహీరోయిన్లుగా నటించరు. అలాగే మహి గౌతమి, రాఘవేంద్ర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సీరియల్‌గా ప్రారంభిస్తోంది. ఈ సీరియల్ జనవరి 9, 2023 నుంచి సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2.30లకు ప్రసారం అవుతుంది. ఈ రెండింటితో కొత్త ఏడాది మొదటి వారంలోనే ప్రేక్షకుల కోసం అద్భుతమైన వినోదాన్ని సిద్ధం చేసింది జీ తెలుగు. సూపర్హిట్ సినిమా బింబిసార తర్వాత కొత్త సీరియల్ను ప్రారంభిస్తోంది జీ తెలుగు. ఆ సీరియల్ పేరే చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి. ఈ సీరియల్ భాగ్యలక్ష్మి అనే అమ్మాయి చుట్టూ తిరుగుతుంది. భాగ్యలక్ష్మి ఉన్నత భావాలు గల అమ్మాయి. తనకు ఉన్నా లేకపోయినా ఎదుటివారికి ఎల్లవేళలా సాయం చేయాలనే మంచి మనసు కలిగి ఉంటుంది. ఎదుటివారి ఆనందమే తన ఆనందంగా బతుకుతుంటుంది. మరోవైపు మిత్రా గ్రూప్ ఆఫ్ కన్స్ట్రక్షన్ కంపెనీ వారసుడు మిత్రా నందన్. తన కష్టంతో కంపెనీని ఉన్నత స్థాయికి తీసుకువెళతాడు. డబ్బంటే చాలు ఏదైనా సాధించవచ్చు అనే మనస్తత్వం కలిగినవాడు. అన్నింటికి మించి అమ్మకు ముద్దుల కొడుకు. తల్లి మాట జవదాటడు. అలాంటి మిత్రా నందన్ అనుకోని పరిస్థితుల్లో భాగ్యలక్ష్మిని పెళ్లి చేసుకోవాల్సి వస్తుంది. విరుద్ధ భావాలున్న వీరిద్దరి జీవితాలు, పెళ్లి తర్వాత ఎలా మారాయి అనేదే అసలు కథ. అద్భుతమైన కథ, కథనాలు, ఊహించని మలుపులతో ఆద్యంతం కట్టిపడేసే చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సీరియల్ ప్రతీ ఒక్కరికీ కచ్చితంగా నచ్చుతుంది. ప్రతీ రోజూ ప్రతీ ఎపిసోడ్ చాలా ఆసక్తిగా, ఎంటర్‌టైనింగ్ ఉంటూ ఆడియన్స్‌కు ఎంతగానో ఆకట్టుకుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

నేడు గడపగడపకు మనప్రభుత్వం ను విజయవంతం చేయండి: సర్పంచ్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను విజయ వంతం చేయాలని అయ్యవారిపల్లి సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు (బుజ్జి)గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు . శుక్రవారం మండ లంలోని అయ్యవారిపల్లి సచివాలయం పరిధిలోని అయ్య వారి పల్లి పంచాయతీ లో జరుగు గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి హాజరుకానున్నారని తెలియజేశారు . మండలంలోని జడ్పిటీసీ ఇంటూరి భారతి,ఎంపీపీ పొను గోటి మౌనిక, మండలంలోని సర్పంచ్ లు, ఎంపిటిసిలు, గ్రామ మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రక్తదానం ఉద్యమంలో యువత క్రియాశీలకంగా పాలు పంచుకోవాలి
వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు గిరిధర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రక్తదాన ఉద్యమం లో యువత క్రియాశీలకంగా పాలు పంచు కోవాలని వైసీపీ అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సూచించారు. నెల్లూరు రూరల్ నియో జక వర్గంలో విద్యా ఫౌండేషన్ శ్రీపతి రాము ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంపునకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంత పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ అన్ని దానాల్లో రక్తదానం ప్రధానమైందన్నారు. ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురిని బతికిం చొచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకుపల్లి సునీల్ రెడ్డి, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, నోవా బ్లడ్ బ్యాంక్ అడ్మినిస్ట్రేటర్ మోపూరు భాస్కర్ నాయుడు, జి. నాగేశ్వరరావు మోటివేటర్ దూడల సుధీర్ పాల్గొన్నారు.

జగన్‌మోహన్ రెడ్డి తెచ్చిన జీవోనెం1 ఆర్టికల్19 కి విరుద్ధం: టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జగన్మోహన్ రెడ్డి బ్రిటిష్ కాలం నాటి జీవోను అమలు చేయాలని చూస్తున్నారని, బ్రిటిష్ వారు అమలు చేయలేని జీవోను జగన్ మోహన్ రెడ్డి అమలు చేయాలని చూస్తున్నారని కొత్త సంవత్సరంలో ప్రజలకు మేలు చేసే జీవోను విడుదల చేయకుండా, హక్కులను హరించే జీవోను విడుదల చేశారు..జగన్మోహన్ రెడ్డి తెచ్చిన జీవో నెం 1ఆర్టికల్ 19 కి విరుద్ధం..అంబేద్కర్ రచించిన గొప్ప రాజ్యాంగాన్ని జగన్ మోహన్ రెడ్డి కాలరాస్తున్నారు..ప్రజల పక్షాన గొంతు విప్పకూడదని జీవో నెంబర్ వన్ తీసుకొని వచ్చారు. ప్రజల పక్షాన గొంతు విప్పకపోతే బతికి ఉన్నా చచ్చినట్టే లెక్క..' అని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ అబ్దుల్ అజీజ్ అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనను పోలీసులు అడ్డుకోవడాన్ని, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం విడుదలు చేసిన జీవో నెంబర్ 1 ను వ్యతిరేకిస్తూ నగరంలోని అంబేద్కర్ కూడలి వద్ద టీడీపీ నేతలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ' సైకో పోవాలి.. సైకిల్ ప్రభుత్వం రావాలి..' అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిరసన తెలిపిన అనంతరం జీ ఓ నెం 1 ప్రతిని దహనం చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.జీవో నెంబర్ 1 పేరు చెప్పి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని తన సొంత నియోజకవర్గంలో పర్యటించకుండా అడ్డుకున్నారని అసలు ఆ జీవోలో ఏముందో పోలీసులకే తెలియదన్నారు. ఎక్కడైనా 144 సెక్షన్ అమలవుతుంటే అక్కడ తిరగడానికి అనుమతులు ఉండవని ఈ కొత్త జీవోను తీసుకొచ్చి కొత్త రకమైన ఆంక్షలు విధిస్తున్నారన్నారు. నూతన సంవత్సరంలో శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలకు మేలు చేసే జీవోను విడుదల చేయాల్సింది పోయి ప్రజల హక్కులను హరించే జీవోను విడుదల చేశారని జగన్ మోహన్ రెడ్డి పై ధ్వజ మెత్తారు. 168 సంవత్సరాల ముందు బ్రిటిష్ హయాంలో స్వాతంత్ర సమర యోధుల పోరాటాన్ని అడ్డుకోవడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఉపయోగించిన జీవోను నేడు జగన్మోహన్ రెడ్డి మనపై అమలు పరుస్తున్నారన్నారు. అంబేద్కర్ ప్రజల కోసం అతిపెద్ద, గొప్ప రాజ్యాంగాన్ని నిర్మిస్తే, జగన్మోహన్ రెడ్డి దాన్ని కాలరాస్తున్నారని, బ్రిటిష్ వారు భారతదేశాన్ని వదిలి 75 సంవత్స రాలు గడుస్తుంటే, జగన్మోహన్ రెడ్డి మళ్లీ బ్రిటిష్ పాలనను గుర్తు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఒక్క అవకాశం పేరుతో జగన్మోహన్ రెడ్డి గద్దెనెక్కారని, బ్రిటిష్ వారు కూడా ఇలానే ఒక్క అవకాశం అని చెప్పి వ్యాపారం చేసి లాభాలు ఇస్తామని చెప్పి ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుతో భారతదేశం లోకి చొరబడ్డారని తెలిపారు. మనోభావాలను వ్యక్తపరచలేని, ప్రజల హక్కులను హరించే జీవోను జగన్మోహన్ రెడ్డి తీసుకొని వచ్చారని, ఇది ఒక చట్టబద్ధతలేని జీవో అని వైసీపీ నేతలకు ముందుంది ముసళ్ల పండుగ అన్నారు. పిచ్చి రాజుకు సరైన రీతిలో బుద్ధి చెప్పాలని రాబోయే ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిసి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జెన్నీ రమణయ్య, విజేతరెడ్డి, పీ ఎల్ రావు, రాజా నాయుడు, మేకల నరేంద్ర రెడ్డి, బాలాజీ, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, గంగాధర్, అబ్దుల్ మస్తాన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ జీవో ప్రతులు దహనం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రభుత్వ చీకటి జీవోలను రద్దు చేయాలని కోరుతూ స్థానిక బాలాజీ నగర్ డివైఎఫ్ఐ కార్యాలయం నుండి జ్యోతిరావు పూలే విగ్రహం వరకు ర్యాలీ చేసి నిర్వహించి అనంతరం జీవో ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. రాష్ట్రంలో రోడ్లు, ర్యాలీలు నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.వో.ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికే ఈ జి.వో. తీసుకొచ్చిందని డివైఎఫ్ఐ అభిప్రాయపడుతోందన్నారు. పోలీసులకు సర్వాధికారాలు కట్టబెట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదం అన్నారు. పోరాడి సాధించుకున్న పౌరహక్కుల్ని ఏ పేరుతో అణచివేసినా డివైఎఫ్ఐ వ్యతిరేకిస్తుందన్నారు. కందుకూరు, గుంటూరు ఘటనలను ఆసరా చేసుకొని రాష్ట్ర, మున్సిపల్, పంచాయతీ రోడ్లలో సభలు, ర్యాలీలు, రోడ్ షోలు నిషేధించడం అప్రజాస్వామికం అన్నారు. రోడ్లపైన ర్యాలీలు, సభలు జరిపితే ఇలాంటి ఘటనలు జరుగుతున్నా యనుకుంటే గుంటూరులో గ్రౌండ్లో సభ జరిపినప్పటికీ దుర్ఘటన జరగడం, పోలీసు వైఫల్యం స్పష్టంగా కనపడుతోందని, రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజాస్వామ్య, పౌరహక్కులను కాలరాయటానికి ఇటువంటి జీవో తీసుకురావడం గర్హనీయం అన్నారు. ఇప్పటికే కార్మికులు, రైతులు, ప్రజలు తమ కోర్కెలు, హక్కులకోసం ఆందోళనలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం అణచివేస్తోందన్నారు. ముందస్తు అరెస్టులు చేస్తోందని, సభలకు, ర్యాలీలకు అనుమతినివ్వడంలేదన్నారు. ఉన్న గ్రౌండ్లు కూడా ప్రభుత్వం ఆక్రమించుకొని పట్టణాలలో ఖాళీ స్థలమన్నది లేకుండా చేస్తోందన్నారు. ఊరికి దూరంగా ప్రజలతో సంబంధం లేకుండా సభలు జరుపుకోవడం డివైఎఫ్ఐ కు ఆమోదయోగ్యం కాదన్నారు. ప్రధాన పట్టణాలలో సభలు జరుపుకోదానికి అవసరమైన మైదానాలను కేటాయించాలని, ప్రదర్శనలకు అనుమతినివ్వాలన్నారు. ఈ జి.వో. అమలు చేయడం ప్రజలు, ప్రతిపక్షాలు, ప్రజాతంత్రవాదుల నోరు నొక్కేయడమే అన్నారు. వెంటనటే ఈ జీవోను ఉపసంహరించుకోవాలని లేదంటో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.